# చిగురించని జీవితాలు

రచన; చూసునా, బి.ఎస్సీ

'ఆశ' అనేపదం ఈ ప్రపంచంలో జీవించే ప్రతి మానవహృదయాలలో స్థిరనివాసం యేర్పరుచుకుంది. జీవితం అనే మహాసముద్రంలో తెప్పవంటిది. అది లేని నాడు అతడిజీవితం అంధకారమయంకాక మరేమవుతుంది? తను ఎందుకు జీవిస్తున్నాడు? ఏం సాధించడానికి? అందుకు తనేం చెయ్యాలి? అనేక ప్రశ్నలు అతడి హృదయంలో మెదులుతాయి. వాటికి సరియైనసమాధానాలు దొరికిననాడు అతడి యానందానికి హద్దుండదు. కాని... అలాకాకపోతే జీవితంమీద విరక్తి కలుగుతుంది. ఆవేదనతో అలమటించి కృంగిపోతాడు. అవి మరచిపోడానికే 'ఆశ'ను కల్పించుకొంటాడు. అదికూడ జరగనినాడు నిరాశా, నిస్పృహాలతో తన జీవితాన్నే వాటికి 'బలి' చేస్తాడు.

విచిత్రంగా పరిచయమైంది విమలతో మూర్తికి. ఆమె నడవడి, తీరూ తెన్నూ అతడ్ని బాగా ఆకర్షించాయి. విమలకూడా మూర్తితో చనువుగా ప్రవర్తించేది. మానవ సమాజాన్ని చూచి భయపడిన విమల, మూర్తికిమాత్రం సన్నిహితంగా వుండడం చూపరులకు విచిత్రంగా ఉండొచ్చు. మూర్తి ఆ చనువును ప్రేమగా అర్థం చేసుకొని ఆరాధ్యదేవతగా చూస్తున్నాడని ఆమె ఎలా ఊహించగలదు!

మూర్తి హృదయంలో తెలియనికోరిక ప్రబలంకాసాగింది. అతడు అందాన్ని, ఆస్తిని కోరడు. కాని అతను కోరేది హృదయం, సౌందర్యం. జీవితంయొక్క విలువ తెలిసినస్త్రీని తన అర్ధాంగిగా చేసుకోవాలనేదే అతడికోరిక. కాదు .. కాదు .. అది ఒకవిధమైన 'ఆశ'. అతడి ఆశ ఫలించింది. విమలను చూశాడు. ఆమె తీరు అతడ్ని ఆకర్షించింది. అంతేకాదు, ఆమెహృదయం ఎటువంటిదోకూడ గ్రహించాడు. అటువంటిస్త్రీని తన ఆరాధ్యదేవతగా కొలవడంలో తప్పులేదనుకొన్నాడు మూర్తి.

ఒకనాడు...............

...ఆవార్త నమ్మలేకపోయాడు మూర్తి.

తాను కన్నకలలు, తన ఆశలు బూడిదలోపోసిన పన్నీరే అయ్యాయి. తాను నిర్మించుకున్న గాలిమేడలు పునాదులతో కూలిపోవడంతో కృంగిపోయాడు. తాను ఇంతకాలం ఆమెను తన ఆరాధ్యదైవంగా హృదయ పలకంమీద చిత్రీకరించుకున్నాడు. కాని, ఈనాడు ఆమె తనకు అందని ఫలిత. అతడిహృదయం ఆవేదనతో ఆక్రోశించింది. ఆవార్త విమలనోటినుండి విని మరింత వ్యథకు లోనయ్యాడు మూర్తి.

'మూర్తిగారూ! నా ఆవేదన మీరు అర్థంచేసుకోగలరని భావించాను కాదు...కాదు ..మనసారా పూహించాను. కాని, మీరుకూడా నావ్యథను అర్థం చేసుకోలేకపోతే, ఇంక ఈ ప్రపంచంలో అర్థం చేసుకునేవారెవరు?' ఆమె పెదవులనుండి ఆమాటలు బాధగా వెలువడ్డాయి.

మానవజీవితంలో సుఖదుఃఖాలు ఒకేరీతిగా పాలు పంచుకోవు...కోలేవు మూర్తిగారు, సుఖంగా జీవితగమనాన్ని గడిపేవారు ఈలోకంలో అతి తక్కువ.


మా హృదయపూర్వకమైన దీపావళి అభినందనలు!

అందానికీ -

మన్నికకూ -




జయప్రకాష్ బనియన్లనే

వాడి సంతృప్తి పొందండి.

*

జయప్రకాష్ హొయిసరీస్.

తిరుపూరు - 2 (S. I.)

నేను యింటర్ చదువుతున్నరోజులలో మానాన్న గారు ఉన్నతకుటుంబానికి చెందినవారింటికిచ్చారు. అబ్బాయినిచూచి మురిసేరు. అంతా అమ్మాయి అదృష్టం అన్నారు అమ్మలక్కలు. మా ఆనందాన్ని చూసి, అదృష్టాన్ని చూసి విధి ఓర్వలేక అసూయతో మామీద 'పగ' బట్టింది,

అదృష్టం లేనివ్యక్తికి ఎంత ఆస్తి, అంతస్తు, సౌకర్యాలున్నా అవి వ్యర్థంకాక మరేమవుతుంది? జీవితాంతం యాలోచిస్తూ, కృశించి జీవితాన్ని నాశనం చేసుకోవాలని నుదుటిమీద వ్రాసివుంటే, ఏం చేయగలం? ఆయాన ఆనందం నా ఆనందంగా భావించి నాకు విధి వ్రాత నా జీవితబాటను మార్చివేస్తుందని ఎలా ఊహించగలను? పనిమీద బయలుదేరి, తిరిగివస్తూ కొండ అంచు నుండి కాలుజారి నాపతి నాకు దూరమవ్వడం అనే సంఘటన నా హృదయాన్ని ఎంత బాధపెడుతుందో ఇతరులు ఎలా ఊహించగలరు?

అందం వుంది, చదువుంది, ఉద్యోగ్యంవుంది అని ఆనందించాను. అన్నిసౌకర్యాలతో నాజీవితాన్ని ఆనందమయంగా గడుపుదామని అనుకున్న నేను అంధకారంలో వుండిపోయి, దుఃఖ ఆవేదనలతో కృశించి నాజీవితం సమాప్తి కావాలనివుంటే, ఎవరు ఏంచేయగలరు మూర్తి గారూ! నిరాశ, నిస్పృహ, ఆవేదన బాధ అనే విష వలయంనుండి విముక్తిపొంది సుఖశాంతులను పొందడానికి దూరతీరాలకు పయనమై వెడలిపోయారు.

అంధకారమైన నాజీవితంలో ఆశాకిరణంగా ప్రకాశించేపాపను నాకిచ్చి వెడలిపోయారు. అదే నాకు చివరకు మిగిలిన 'ఆశా' 'జ్యోతి' మూర్తి గారూ!

ఆమె నేత్రాలు కన్నీటితో నిండిపోయాయి. కన్నీరు చెంపలమీదుగా ప్రవహించసాగాయి. ఆమె విషాదగాథ విన్న మూర్తిహృదయంలో తీరని ఆవేదనకు లోంగిపోయింది. ఆమె కన్నీరును చూచి చలించిపోయాడు మూర్తి.

'భగవంతునికి దయలేదు విమలా! మానవుడికి అన్నీ సమకూరుస్తున్నాడు కాని యేదో లోటుంచుతాడు. అదే ఆయనలోని యాంతర్యం. కాని ఎందుకు మానవజీవితాలతో చెలగాటం ఆడువాడో అర్థం కాదు' అన్నాడు మూర్తి ఆవేశంగా.

'భగవంతున్ని నిందించి ప్రయోజనంలేదు. అది మనం చేసుకున్న పాపఫలితాలు' అంది వేదాంతిలాగ విమల.

'విమలా! జరిగిందాన్ని తలచుకుంటూ, మనో దౌర్బల్యానికి గురిఅవడం న్యాయంకాదు. ఇంత చదువు చదివినావు. కాని నీలో మార్పు శూన్యం. చావుపుట్టుకలు ప్రకృతి ధర్మం. అవి ఎవరికి అర్థంకాదు, కాలేవు. కాని ఒక్కటి నిజం విమలా! ఎంత వ్యధచెందినా, ఎంత విలపించినా, మరణించినవ్యక్తి తిరిగిరాడు. అన్ని తెలిసి ఇలా ప్రవర్తించడంలో అర్థం ఏమిటి? నీ జీవితాన్ని నీ చేతులారా నాశనం చేసుకుంటావా? ఇంత చదువు చదివీ, నీవు కోరుకునే కోరిక ఇదేనా?

శాంతిలేక, సుఖంలేక నలుగురిమధ్య తిరగలేక సమాజాన్ని చూచి భయపడుతూ, నాలుగోడలమధ్య 'దోషి' గా ఉండి విలపిస్తుంటావా? ఇదేనా నీ అభిమతం? ఇదేనా నీవు నేర్చుకున్న సంస్కారం? నీలో మార్పురాదా? విమలా!

రెండుచేతులమధ్య తల పెట్టుకుని వెక్కివెక్కి ఏడుస్తున్న విమలనుచూచి మూర్తి నిర్విణ్ణుడయ్యాడు. డును ఊహించింది ఒకటి, జరిగింది మరొకటి. ఆమె ఆవేదన

గత 56 సంవత్సరములనుంచీ ప్రసిద్ధిచెందినది!

M.A.S.
REGISTERED TRADE MARK
Estd 1914
VELLORE

ఫోన్ : ఆఫీసు 246. రెడిడెన్సు : 124
Tel : "SAMADBIDI"

మంచి ఆకుతోనూ, శ్రేష్ఠమైన పొగాకుతోనూ తయారించిన

సమద్, జాడి & సాదా

బీడీలనే వాడి ఆనందించండి.

తయారించువారు

సమద్ బీడి ఫేక్టరి

వేలూరు (N. A.)

## కోయంబత్తూరు
## శ్రీరాం ఇండస్ట్రియల్స్‌వారి
## 'శ్రీ'
# ధాన్యపు నూర్పుడి యంత్రం

వ్యవసాయక యంత్రాలు తయారుచేయు ఒక పేరెన్నికగల సంస్థ 'శ్రీ' నూర్పుడి యంత్రాన్ని కనిపెట్టింది. రాగులు, జొన్న, చోళ్ళు, గంటెలు మరియు ఇతర ధాన్యాదులను నూర్చుటకు అనుగుణంగా ఈ యంత్రం తయారుచేయబడింది. 'శ్రీ' పంపులు మరియు మోటారులతో ఈ యంత్రాన్ని ఉపయోగించవచ్చును. 'శ్రీ' మార్కు యంత్రాలు ఇండియా అంతటా మంచి పేరు సంపాయించటమేగాక, వ్యవసాయదారులచే శభాష్ అనిపించుకొన్నాయి. యీ యంత్రాలకు ఎల్లప్పుడు మంచి గిరాకీ ఉందనుటలో ఆశ్చర్యపోనక్కరలేదు.

భారీపంటలను అవలీలగా నూర్చుటకు యీ 'శ్రీ' నూర్పుడియంత్రాలు ఎంతగానో మీకు సహకరిస్తాయి. అందువలన వాటిని మీకు పరిచయం చేస్తున్నాము.

స్వల్పధరకు, తక్కువ శక్తితో నూర్చుట, జల్లించుట మరియు అలా శుభ్రపరచినధాన్యాన్ని ఒక ప్రదేశం నుండి మరొక ప్రదేశానికి తీసుకొనిపోవుటకు యీ 'శ్రీ' నూర్పుడియంత్రం మీకు ఎంతగానో ఉపయోగపడుతుంది.

ఎక్కువ ధాన్యాన్ని తక్కువ వ్యవధిలో విరామం లేకుండ నూర్చుటకు, యీ 'శ్రీ' నూర్పుడియంత్రాలు సులువుగాను మరియు ఖచ్చితంగాను ఉంటాయి.

'శ్రీ' నూర్పుడియంత్రాలు ఒక ప్రదేశంనుండి మరొక ప్రదేశానికి తీసుకొనివెళ్లుటకు వీలుగా రెండు రబ్బరు చక్రాలను దీని క్రిందిభాగమున అమర్చబడ్డాయి. మరియు ఈ యంత్రాన్ని ఎద్దులబండికిగాని, ట్రాక్టరుకుగాని తగిలించుకొని తీసుకు వెళ్ళవచ్చును. దీనికి ఆయిల్ యింజన్ అమర్చిన పొలంలో ఏ ప్రదేశానికైన సులువుగా తీసుకు వెళ్లవచ్చును.

'శ్రీ' నూర్పిడియంత్రాలు పనిచేయుటలోను, ఖచ్చితముగాను, మన్నికకు ఏవిధమైన రిపేర్లు లేక చక్కగా పనిచేస్తాయి.

—: వివరములు :—

బాడీ:— మేలురకమైన పలకలతో మలచి 'శ్రీ' నూర్పుడి యంత్రాలు కట్టబడ్డాయి. ఈ పలకలు తేలికగాను, దృఢంగా ఉంటాయి. కాబట్టి ఈ యం

చల్లార్చాలని తను ప్రయత్నించాను. అది తిరిగి రగుల్కొంటుందని గ్రహించలేకపోయినందుకు తనని తాను నిందించుకున్నాడు.

'క్షమించు విమలా! క్షమించు. నీవింత వ్యథ చెందుతావని ఊహించలేకపోయాను. నీ హృదయంలోని గాయాన్ని మాన్పడానికి ప్రయత్నించాను. కాని అది తిరిగి ప్రజ్వరిల్లుతుందని ఊహించలేకపోయాను. నన్ను క్షమించు. విమలా!' అంటూ భారంగా ఇసుకలో అడుగులు వేసుకుంటూ అక్కడనుండి నిష్క్రమించాడు.

అతడు వెళ్ళినవైపు పిచ్చిగా చూడసాగింది విమల. తననుండి ఏదో వస్తువు దూరమవుతుందన్నట్లు భావించింది. అతడి ప్రశ్నలు ఆమెహృదయంలో ప్రతిధ్వనించసాగాయి. ఆమె తెలివితక్కువతనాన్ని చూచిన సముద్రుడు వెక్కిరించసాగాడు. చూడలేక భారంగా నేత్రాలు మూసుకుంది విమల!

Tel : "TWINBIRDS" Phone : 818

Use Always our
P. V. S. "TWINBIRDS" (R)
AND
"Tower Knitting Mills"
Banians.

MFGR'S

**P. V. S. KNITTINGS**

16/12, AZAD ST., : : TIRUPUR-1.